## ఫిబ్రవరి 2న మాదిగ విద్యార్థి యువగర్జన సభ



మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రం విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మాదిగలకు తెలంగాణలో 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని మాదిగ సంఘాల ఐకాసా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2న మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాదిగ విద్యార్థి యువగర్జన నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీరెడ్డిని అభినందిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు

హైదర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. వివేకానందనగర్ డివిజన్‌కు చెందిన డాక్టర్ వంశీరెడ్డిని డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా వారు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. బీజేపీ పథకాలు, పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడిపై ఉంటుందన్నారు. అనంతరం వంశీరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సామ రంగారెడ్డి, సురేష్, సుభాష్‌చంద్ర, రాఘవేంద్ర రావు, మణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు



ముగ్గులను పర్యవేక్షిస్తున్న వైస్‌ప్రిన్సిపాల్ డా.కరుణాకర్ తదితరులు.

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సంక్రాంతిని పురస్కరించుకొని శుక్రవారం కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల సాంస్కృతిక, మహిళా సాధికారత, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు వైస్‌ప్రిన్సిపాల్ డా.కరుణాకర్ హాజరై విద్యార్థినీలను అభినందించారు. విజేతలు భాగ్యలక్ష్మి, కె.స్వప్న, ఎం.రాణిలకు బహుమతులు అందజేశారు. ముగ్గువేసిన ప్రతిఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డా.లక్ష్మయ్య, శ్రావణి, విశ్వేశ్వర శర్మ, మంజుల, డా.పద్మ, డా.వేణు, శ్రీలత, హిమబిందు, సౌజన్య పాల్గొన్నారు.

### కోర్టు ఆవరణలో..



కూకట్‌పల్లి కోర్టు ఆవరణలో శుక్రవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళా న్యాయవాదులు పాల్గొని ముగ్గులు వేసిన వారిని అభినందించారు.
- కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి)

### ఆల్విన్‌కాలనీలో..



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆల్విన్ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు విద్యార్థినీలు పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేశారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్‌రెడ్డి, వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు.
- హైదర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి)

## బీఏ రోడ్.. సేఫ్టీ హీరో




వివేకానందనగర్‌లోని భాష్యం స్కూల్‌లో శుక్రవారం రహదారి భద్రత వారోత్సవం 2025 జ్ఞాపకార్థం బీఏ రోడ్ సేఫ్టీ హీరో అనే థీమ్‌తో ఆకర్షణీయమైన విద్యాపరమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రహదారి భద్రతపై విద్యార్థులు నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి యూనిట్ ఎంవీఐ శ్రీనుబాబు, ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోట్ కాన్ఫిడరేషన్ సీఈఓ సముద్రాల కిరణ్, డైరెక్టర్ విజయ్ వర్దన్, మారుతీ సుజుకీ డ్రైవింగ్ స్కూల్ సాయికుమార్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- హైదర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి)

## రైతుల గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు



కూకట్‌పల్లి పీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం

బాలానగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి, బీఆర్ఎస్ నాయకులకు లేదని కూకట్‌పల్లి పీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం అన్నారు. ప్రెస్‌మీట్‌లో కేటీఆర్ మాట్లాడిన తీరుపై ఆయన మండిపడ్డారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులకు ఏంచేశారో రాష్ట్ర ప్రజలకు తెలుసునని అన్నారు. ఇచ్చిన హామీలపై చర్చించడానికి సీఎం అక్కర్లేదని, చర్చించడానికి పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, సీనియర్ నాయకులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రూ. 21వేల కోట్లతో 22 లక్షల పైచిలుకు కటుంబాలకు న్యాయం చేసిందని గుర్తు చేశారు. ఉద్యోగాలు ఇస్తామని మోస పూరిత వాగ్దానాలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తే అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఎన్నికల ముందు రైతులకు హామీలిచ్చి ఎన్నికలయ్యాక చేతులెత్తేస్తే అధికారంలోకి రాగే రెండు లక్షల పై చిలుకు రైతు రుణ మాఫీ చేసింది రేవంత్ సర్కార్ ఒక్కటేనని అన్నారు. రాబోయే రోజుల్లో కేటీఆర్ చేసిన అక్రమాలను బయట పెడతామని, శిక్ష అనుభవించాల్సిందేనని ఆయన కేటీఆర్‌కు హితకు పలికారు. ముఖ్య మంత్రి గురించి మాట్లాడే టప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, లేకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగ్రహానికి గురికాక తప్పదని సత్యం శ్రీరంగం హెచ్చరించారు.



బాలానగర్ పరిధిలోని సాయినగర్, ప్రశాంత్‌నగర్‌లో వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



భరత్‌నగర్ హరిహరక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్, నాయకులు



తిరుమల తిరుపతి దేవస్థానంలో కుటుంబంతో కలిసి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

# శ్రీనివాస గోవిందా..

- వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారి దర్శనం
- ఉదయం 4 గంటల నుంచి పూజలు



ఓల్డుబోయినపల్లి స్వర్ణధామనగర్ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ నర్సింహ యాదవ్, నాయకులు



ఓల్డుబోయినపల్లి చివరి బస్టాపులో భక్తులకు దర్శనమిచ్చిన వెంకటేశ్వర స్వామి

కేపీహెచ్‌బీకాలనీ/కూకట్‌పల్లి/బాలానగర్/హైదర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి మహాపర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఉదయం నాలుగు గంటల నుంచే భక్తులు ఉత్తరద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. ఆలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. కేపీహెచ్‌బీలోని టెంపుల్ బస్టాపు వెంకటేశ్వరస్వామి, సర్దార్‌పటేల్‌నగర్ వెంకటేశ్వరస్వామి, శ్రీలాపార్క్‌పైడ్‌లోని వెంకటేశ్వరస్వామి, బాలాజీనగర్‌లోని సంజీవని హనుమాన్, అంజనేయనగర్‌లోని ప్రసన్న వెంకటేశ్వర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

- కూకట్‌పల్లి పరిధిలోని ప్రశాంత్‌నగర్ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, పాపిరెడ్డి నగర్‌లోని వీరాంజనేయ శివాలయం, రామాలయంతో పాటు పలు ఆలయల్లో భక్తులతో కిటకిటలాడాయి. శ్రీదేవి భూదేవి సమేతా వెంకటేశ్వ స్వామి ఉత్సవ విగ్రహలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసన్న వెంకటేశ్వదే ఆలయంలో ఆలయ చైర్మన్ రామారావు, ప్రధాన అర్చకులు పృథ్వీకృష్ణ, స్థానాచార్యులు కృష్ణమాచార్యులుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.
- పాపిరెడ్డినగర్‌లోని వీరాంజనేయ శివాలయంలో ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, అర్చకులు వెంకటాచార్యులు, గంగాధర్ ఆధ్వర్యంలో భూదేవి సమిత వెంకటేశ్వర స్వామి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భూపాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ధర్మారావు, భూపాల్‌రెడ్డి, దశరథ, కర్ణ, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.
- బాలానగర్ సాయినగర్ సాయినాగేంద్ర ఆలయం, వెంకటేశ్వర ఆలయం, ఫతేనగర్ భరత్‌నగర్ హరిహరా క్షేత్రం, రామాలయం, ఓల్డుబోయినపల్లి స్వర్ణధామనగర్‌లోని వెంకటేశ్వర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



ఫతేనగర్ భరత్‌నగర్ హరిహరక్షేత్రంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, తదితరులు



పాపిరెడ్డినగర్ వీరాంజనేయ ఆలయంలో స్థానిక నాయకులు



కూకట్‌పల్లి పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న కార్పొరేటర్ రోజాదేవి, రంగారావు



బాలాజీనగర్‌లో సంజీవని హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల ఊరేగింపు



బాలాజీనగర్‌లో జరిగిన పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు తదితరులు



సర్దార్‌పటేల్‌నగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు



కేపీహెచ్‌బీలో తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



ప్రశాంత్‌నగర్ ప్రసన్నవెంకటేశ్వర ఆలయంలో స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



మూసాపేట పరిధిలోని వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

## 'సాంకేతిక అభివృద్ధి-అసెస్‌మెంట్'పై హెచ్‌సీయూలో సింపోజియం

హైదరాబాద్ సిటీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సాంకేతిక అభివృద్ధి-అసెస్‌మెంట్ అంశంపై శుక్రవారం సింపోజియం నిర్వహించారు. విద్యాసంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు, సామాజిక వేత్తల సమ్మేళనానికి ఈ సింపోజియం వేదికైంది. సాంకేతికత బదిలీ, అభివృద్ధిలో తాజా పురోగతులు, ఉత్తమ పద్ధతులపై నిపుణులు చర్చించారు. విభిన్న రంగాలకు చెందిన ప్రఖ్యాత నిపుణులు తమ అనుభవాలను పంచుకున్నారు. సింపోజియంలో ఐటీ పరిశ్రమకు చెందిన బీవీఆర్ మోహన్ రెడ్డి, వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ బీజేరావు, బిట్స్ పిలానీ వీసీ ప్రొఫెసర్ రాంగోపాల్ రావు, బెంగళూరుకు చెందిన ఎక్సిటన్ సంస్థ ఎండీ డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. పరిశ్రమలకు, విద్యా సంస్థలను లింక్ చేసే విధానాలపై విస్తృతమైన చర్చ జరిగింది. రెండు రంగాల సంబంధాలను బలోపేతం చేసేందుకు, సాంకేతిక పురోగతిని సులభతరం చేయడానికి దోహదపడిందని విద్యాసంస్థల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.



మాట్లాడుతున్న సైయంట్ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి, వేదికపై హెచ్‌సీయూ వీసీ బీజేరావు, బిట్స్ పిలానీ వీసీ రాంగోపాల్‌రావు

# సంక్రాంతికి సొంతూర్లకు చలో..

- ప్రయాణికులతో రద్దీగా బస్టాపులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగకు సొంతూర్లకు బయలు దేరడంతో కూకట్‌పల్లి ప్రాంతంలోని బస్టాపులు ప్రయాణికులతో రద్దీగా మారాయి. నిజాంపేట్ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న జీపీఆర్ మల్టీప్లెక్స్ ఎదుట ఉన్న బస్టాపు, విశ్వనాథ్ థియేటర్ ముందున్న బస్టాపు, కూకట్‌పల్లిలోని ఆర్టీసీ బస్టాపులతో పాటు ట్రావెల్స్ బస్సులు హైదర్‌నగర్ నుంచి మూసాపేట్ చౌరస్తా వరకు ప్రయాణికులు లగేజీలతో బస్సుల కోసం గంటల కొద్దీ ఎదురుచూపులు తప్పలేదు.




కేపీహెచ్‌బీ బస్టాప్ వద్ద వేచివున్న ప్రయాణికులు

### ప్రయాణికులు అంతా ఏపీ వైపే..

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, నిజాంపేట్ రోడ్డు పరసిర ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న ఏపీ వాసులు సొంతూర్లకు ప్రయాణం కావడంతో ఆయా మార్గాల్లో సాధారణ ప్రజానికం ఇబ్బందులు పడ్డారు. కార్లలో ప్రయాణించే వారు ట్రాఫిక్ చిక్కుల్లో చిక్కుకొని రోడ్లపైనే గడిపారు. ఈనెల 11వ తేదీ నుంచే విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడంతో శుక్రవారం రాత్రి 7 గంటల నుంచే గ్రామాలకు వెళ్లేందుకు ప్రయాణికులు బస్టాపులకు చేరుకున్నారు. దీంతో హైదర్‌నగర్ నుంచి మూసాపేట్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆర్టీసీ బస్సులకు తోడు ప్రైవేటు ట్రావెల్స్ రోజూ వారికంటే ఎక్కువగా నడపడంతో ఆయా మార్గాల్లో రద్దీ ఏర్పడిందనే చెప్పొచ్చు. ట్రాఫిక్ పోలీసులు కూడా ఒక్కసారిగా వేల మంది ప్రయాణికులు బస్టాపులకు రావడంతో కంట్రోల్ చేయలేని పరిస్థితి ఏర్పడింది. చిన్నారులను చంకలో పెట్టుకొని బస్సులోకి ప్రవేశించడం మహిళలు కష్టంగా మారింది. బస్టాపుల్లో ఆగాల్సిన బస్సులు జాతీయ రహదారిపైనే నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ట్రాఫిక్ తీవ్రత మరింత పెరిగింది. అర్ధరాత్రి 12 గంటల వరకు బస్సులు నడపడంతో ప్రయాణికులు గంటల కొద్దీ తమ ఊరు వెళ్లే బస్సు కోసం పడిగాపులు కాసి ఎట్టకేలకు బస్సు ఎక్కి వెళ్లిపోయారు. ఈనె 11, 12, 13వ తేదీ వరకు సంక్రాంతికి సొంతూరు వెళ్లేందుకు బస్సుల్లో రిజర్వేషన్లు చేసుకున్నారని ఆర్టీసీ సిబ్బంది చెప్పారు. దీంతో ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీ నుంచి విముక్తి పొందేందుకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ప్రయాణికులు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. ఒకరోజు లేటు అయినా పర్వాలేదు.. భోగిరోజు రాత్రి కూడా బస్సులన్నీ ఫుల్ అయ్యాయని తెలిపారు. ఆర్టీసీ, ప్రైవేటు ట్రావెల్స్ అన్నీ ఏపీ వైపే నడిపి సొమ్ము చేసుకునే పనిలో నిమగ్నమయ్యాయని చెప్పవచ్చు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.23, బెండకాయ రూ.40, పచ్చిమిర్చి రూ.40, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.50, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.35, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.48, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.35, క్యాప్సికం రూ.45, ఆలుగడ్డ రూ.25, కీర రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.23, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.39, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామ గడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.320, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.45, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో 33/11కేవీ న్యూ లైన్ మెయింటనెన్స్ కోసం శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ భీమలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కూకట్‌పల్లి డీమార్ట్, చెన్నై సిల్క్, వివేక్‌నగర్ మెయిన్ రోడ్డు, రాఘవేంద్ర కాలనీ, హబీబ్‌నగర్, హిమామి అపార్ట్‌మెంట్, ఆంజనేయనగర్, శక్తినగర్, వివేక్ నగర్, హెచ్‌పీ పెట్రోల్ బంక్, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. కేపీహెచ్‌బీ సెక్షన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ బోనిగాల విజయప్రకాష్ ఓ ప్రకకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు లులు మాల్, జేఎన్‌టీయూ, రెమెడీ హాస్పిటల్, వీఆర్‌కే సిల్క్, బజాజ్ షోరూం, ట్రావెల్స్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

## ఈనెల 29న భవన నిర్మాణ సంఘం జిల్లా మహాసభ




మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి కృష్ణ

హైదర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఈనెల 29న జరిగే భవన నిర్మాణ సంఘం మేడ్చల్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ అన్నారు. శుక్రవారం శ్రీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మికుల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై 29న జరిగే జిల్లా మహాసభకు పెద్దఎత్తున జనసమీకరణ చేయాలన్నారు. కార్యక్రమంలో కృష్ణచారి, రాములు, చంద్రమ్మ, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు


కూకట్‌పల్లిలోని పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ రోజాదేవి, రంగారావు


నృసింహస్వామి ఆలయంలో వేద పఠనం

**● వైష్ణవ ఆలయాలకు పోటెత్తిన భక్తులు ●ప్రత్యేక పూజలు, అభిషేకాలు**

**ఖైల్‌కాలనీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** గోవింద నామస్మరణలు.. శ్రీరామ కీర్తనలు.. కోలాటనృత్యాలు.. వేదపండితుల మంత్రోచ్చారణలకు భెల్ టౌన్‌షిప్‌లోగల శ్రీనివాసుని సన్నిధానం వేదికైంది. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భెల్ టౌన్‌షిప్‌లోగల వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థా నం, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, మురళీ కృష్ణ దేవాలయాల్లో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు పోటెత్తారు. అర్ధరాత్రి ఒంటిగంట నుండే వేలాదిమంది భక్తులు శ్రీనివాసుని దర్శనం కోసం బారులు తీరారు. తెల్లవారుజామున శ్రీనివాసునికి సుప్రభాత సేవ, నిత్యపూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఆగమ శాస్త్రానుసారంగా స్వామివారికి సుగంధపుష్పాలతో అభిషేకం నిర్వహించిన అనంతరం భక్తుల దర్శనార్థం ఉత్తరద్వారాన్ని తెరిచారు. దేవాలయ గర్భగుడి ఎదుట ప్రత్యేకించి సుగంధ పుష్పాలతో తయరుచేసిన వేదికపై సతీసమేతుడైన వేంకటేశ్వరస్వామిని సర్వాంగసుందరంగా అలంకరించారు. గరుడ వాహనంపై ఆశీనులైన శ్రీనివాసుడి దర్శనం కోసం వేలాది మంది భక్తులు బారులు తీరా రు. స్వామివారి దశావతార మండపంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, విశేష పుష్పార్చన నిర్వహించగా దాదా పు 90 వేల మంది భక్తులు స్వామివారికి దర్శించుకున్నారు. టౌన్‌షిప్‌లోగల పెద్దమ్మతల్లి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్దమ్మతల్లికి నిత్యపూజలు, విశేష పంచామృతాభిషేకం, అర్చనలు చేశారు.

### లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. దేవస్థాన ప్రాధాన అర్చకుడు భార్గవ్ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి మూలవిగ్రహాలకు సుగంధద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. శ్రీమురళీకృష్ణ దేవాలయంలో ఏర్పాటు చేసిన ఉత్తరద్వార దర్శనం, విశేషపూజల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వేద పాఠశాలకు చెందిన వేద విద్యార్థులు పఠనం చేశారు.

ఎంఐజీకాలనీ రామాలయంలో ఉదయం శ్రీరామ, సీత, లక్ష్మణ ఉత్సవ విగ్రహాలను హనుమత్ వాహనంపై సుందరంగా అలంకరించారు. తెల్లవారు నుండే భక్తులు ఉత్తర ద్వారం నుంచి అయోధ్యరాముడిని దర్శించుకుని పూజలు చేశారు.

### వెంకటేశ్వరస్వామి ఆలయంలో...

**హైదర్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్‌లోని సెవెన్ హిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్, ప్రసాద్, శ్రీనివాస్, ప్రసాద్, రాజేందర్ పాల్గొన్నారు.


వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


వైకుంఠ ఏకాదశి సందర్భంగా మియాపూర్ బీకేఎన్‌క్లేవ్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్


నృసింహస్వామికి సుప్రభాత హారతి


పుష్పాలంకరణలో రుక్మిణీ సత్యభామ సమేత మురళీకృష్ణస్వామి


విశేష పుష్పాలంకరణలో దర్శనమిచ్చిన శ్రీనివాసుడు



గరుడవాహనంపై స్వామివారి ఉత్తరద్వార దర్శనం




రామాలయంలో ఉత్తరద్వార దర్శనమిచ్చిన స్వామివారు


విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన పెద్దమ్మ తల్లి


ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

## ఎల్లమ్మబండ ఈద్గాలో ఉర్సు ఉత్సవం

**హైదర్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఎల్లమ్మబండ ఈద్గాలో శుక్రవారం ఉర్సు ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈద్గా సెక్రటరీ షౌకత్ అలీమున్నా, సయ్యద్, అల్లాబాక్షు, షకీల్ మున్నా, నవాజ్, రసూల్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**హైదర్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** కాస్మిక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంచర్ అండ్ నేచురోపతి ఆధ్వర్యంలో హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉచిత ఆక్యుపంచర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత విద్యార్థులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆక్యుపంచర్ విధానంతో శరీరంలోని ముఖ్యమైన భాగాల్లో చేపట్టే ప్రక్రియతో ఎలాంటి ఆరోగ్య లాభాలుంటాయో వివరించారు. మానసిక ఒత్తిడి తగ్గి చదువుపై మరింత ఏకాగ్రతను పెంపొందించుకునేలా ఈ వైద్య విధానంను ఆచరించాలని, బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని మాధవి తెలిపారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వారిని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో స్వప్న, శ్రీలత, మాధవి, అనూష, శాలిని, రుణశ్రీ పాల్గొన్నారు.


విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

## క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖైల్‌కాలనీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** భక్తుల మనోభావాలను గౌరవిస్తూ దేవాలయంలో చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని భెల్ పెద్దమ్మ తల్లి దేవాలయ అధ్యక్షుడు చంద్రశేఖర్ కోరారు. దేవాలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించి చేపట్టవలసిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలపై చర్చించారు. అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్మికులకు అండగా ఉండే పెద్దమ్మతల్లి దేవాలయ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కర్మాగార పురోగతితోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేస్తే సంస్థ ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మాధవరావు, కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి విశ్వనాథం, కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, మాణిక్యరెడ్డి, స్వామి, భాస్కర్, ఆర్‌ఎల్. కిషన్, నాగరాజు, రాము పాల్గొన్నారు.

## వృద్ధుడికి అరుదైన సర్జరీ

**రాయదుర్గం ,జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** కాంటినెంటల్ ఆస్పత్రిలో దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా అరుదైన ట్రాన్స్ ఓరల్ రోబోటిక్ సర్జరీని విజయవంతంగా నిర్వహించినట్లు కాంటినెంటల్ హాస్పిటల్ హెడ్ అండ్ నెక్ డాక్టర్ టీం డాక్టర్ క్రాంతికుమార్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన 62 ఏళ్ల అసదుల్లాకు నోటి క్యాన్సర్ సోకడంతో ఈనెల 7న కాంటినెంటల్ ఆస్పత్రిలో చేరారు. దీంతో ఈనెల 9న ట్రాన్స్ ఓరల్ రోబోటిక్ సర్జరీ విజయవంతంగా నిర్వహించారు. ఇలాంటి అరుదైన సర్జరీని విజయవంతం చేసినందుకు డాకర్ల బృందాన్ని కాంటినెంటల్ ఆస్పత్రి చైర్మన్, ఎండీ గురి ఎన్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జగన్నాథ్, వైద్యుల బృందం పాల్గొన్నారు.


ట్రాన్స్ ఓరల్ రోబోటిక్ సర్జరీ చేస్తున్న వైద్యులు

# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం


సీసీరోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

**● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

**మియాపూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి కాలనీలో అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్‌లో రూ.4కోట్ల 4లక్షల 20వేల అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు చేశారు. మాదాపూర్ డివిజన్ గోకుల్‌ప్లాట్స్, ఇజ్జత్‌నగర్, సాయినగర్, కాకతీయహిల్స్, నవభారత్‌నగర్, యశోద ఆస్పత్రి వద్ద, ఆదిత్యనగర్, మాతృశ్రీనగర్‌లో చేపట్టబోయే సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసినట్లు గాంధీ తెలిపారు. నాణ్యత విషయంలో రాజీపడకుండా అభివృద్ధి పనులు జరిగేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీల వాసులు పాల్గొన్నారు.


కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

### కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత..

కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట, చందానగర్, భారతినగర్ డివిజన్లకు చెందిన 11 మంది లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు శుక్రవారం మియాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 11 మంది లబ్ధిదారులకు రూ.11,01,276 పంపిణీ చేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేనివిధంగా పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ప్రసాద్, నరేష్‌నాయక్, సంతోష్‌ముదిరాజ్, శివముదిరాజ్, వెంకటేష్, బీమ్‌రాజ్, అవినాష్, చందు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**● కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు**

**హైదర్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్‌కాలనీ పార్కు వద్ద మంచినీరు సరఫరా సమస్య తలెత్తడంతో నివాసితులు స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన లైన్‌మెన్‌ను పిలిపించి మంచినీటి సరఫరాలో వచ్చిన సమస్యను అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమతానగర్ మంచినీటి సరఫరాలో సమస్య తలెత్తడంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు పరిశీలించి అధికారులతో మాట్లాడానని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.


సమస్యపై కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

# 'హిందీ అంతర్జాతీయ భాషగా మారుతోంది'


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హిందీ సాహితీ వేత్త శామభార్గవ

**చందానగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** హిందీ కేవలం భాష మాత్రమే కాదని, భావోద్వేగాలను వ్యక్తీకరించే మాధ్యమం అని ప్రముఖ హిందీ సాహితీ వేత్త శామభార్గవ అన్నారు. చందానగర్‌లో గల మహిళా దక్షత సమితి విద్యాసంస్థలైన సుమన్ జూనియర్-ఒకేషనల్ కళాశాల, మహిళా దక్షత సమితి కమిటీ పర్యవేక్షణలో గల విడి. బజాజ్ డిగ్రీ కళాశాల, బన్సీలాల్ మలానీ నర్సింగ్ కళాశాలలో అంతర్జాతీయ హిందీ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాహితీ వేత్త శామభార్గవ సమితి వ్యవస్థాపకురాలు డాక్టర్ సరోజ్ బజాజ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయ ఐక్యత, సాంస్కృతిక గుర్తింపు, సమగ్రతకు హిందీ భాష ప్రతీక అన్నారు. ప్రపంచంలోని పలు దేశాల్లో హిందీ భాషను స్పష్టంగా మాట్లాడుతున్నారని, ఇది అంతర్జాతీయ భాషగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ, నర్సింగ్‌కాలేజీ ప్రిన్సిపాల్ రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.


ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

## విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

**హైదర్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు విద్యార్థినులు పాఠశాల ఆవరణలో ముగ్గులు వేశారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్‌రెడ్డి, వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సంక్రాంతి వేడుకలు

**ఖైల్‌కాలనీ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** సంక్రాంతి పండుగ సందర్భంగా బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో గల పలు పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులు ముగ్గులు వేసి సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు


కరపత్రం విడుదల చేస్తున్న పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

## మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రం ఆవిష్కరణ

**హైదర్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని, జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని మాదిగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాదిగ విద్యార్థి యువగర్జన నాయకులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

## పైపులైన్ లీకేజీ సమస్యకు పరిష్కారం

**మియాపూర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** మియాపూర్ మయూరినగర్‌లో మంజీర పైపులైను లీకేజ్ మరమ్మతుల పనులను వాటర్‌వర్క్స్ డీజీఎం వెంకటేశ్వర్లుతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మయూరినగర్‌లో మంజీరా పైపులైను లీకేజీల సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. డివిజన్‌లో పరిధిలోని కాలనీల్లో ఎక్కడా నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ అధికారులు సునీత, రమేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.


వంశీరెడ్డిని అభినందిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

**హైదర్‌నగర్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలని పార్టీ సీనియర్ నాయకులు మాధవరం కాంతారావు, వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. వివేకానందనగర్ డివిజన్‌కు చెందిన డాక్టర్ వంశీరెడ్డిని డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా వారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వంశీరెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టినందుకు మరింత బాధ్యత పెరిగిందని, అందరితో కలిసి పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సామ రంగారెడ్డి, సురేష్, సుభాష్‌చంద్ర, రాఘవేంద్రరావు, మణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.



వివేకానంద జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న రవీందర్

## యువతకు వివేకానందుడు ఆదర్శం

**షాపూర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి):** ఈనెల 12న స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని సూరారం జడ్పీహెచ్ స్కూల్‌లో విద్యార్థులకు వక్తృత్వపోటీలు నిర్వహించారు. ప్రతిభను కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కోలా రవీందర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం జావేద్ మాట్లాడుతూ, 12న పాఠశాలలకు సెలవు ఉన్నందున ముందే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వివేకానందుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. యువతకు వివేకానందుడు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన చూపిన మార్గదర్శకత్వంలో యువకులు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరావు, చంద్రశేఖర్, మల్లిఖార్జున్, పుణ్యావతి, వెంకటరావు, సత్యనారాయణ, రక్షణ, లావణ్య, నాగరాజు, మహేష్, లక్ష్మణ్, సంపూర్ణ, కరుణ, ఝాన్సీ, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.




చెరువును తలపిస్తున్న స్కూల్ రోడ్డు

## సూరారంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

**షాపూర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి):** అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో ఈరోడ్డులో నిరంతరాయంగా మురుగునీరు రోడ్డుపై చేరి ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. సూరారం కాలనీ మెయిన్‌రోడ్డులోని ఎంటీ గ్రామర్ స్కూల్ రోడ్డు మురుగునీటితో నిండిపోయి చెరువును తలపిస్తోంది. నీరు రోడ్డుపైనే ఏరులైపారుతున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ నీటిలోనే ఆటోలు, బైక్‌లు వేగంగా వెళ్తుండడంతో మురగంతాపాదచారులు, విద్యార్థులపై పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కాంగ్రెస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు అల్కామాంబ ఆదేశాలు మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ రఫియా బేగంకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షేక్ రఫియా బేగం మాట్లాడుతూ, పార్టీ తనకు పదవిని కట్టబెట్టి మరింత బాధ్యతను పెంచిందని, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

దుండిగల్ (ఆంధ్రజ్యోతి)





సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయశేఖరగౌడ్‌కు ఆయనచే కేక్‌ను కట్‌చేయించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు

- పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి

# కనుమరుగవుతున్న చెరువులు

## కబ్జాదారుల కబంధ హస్తాల్లో కట్టమైసమ్మ చెరువు

- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో భారీ భవనాలు, విల్లాలు
- పెద్దవారి అండతోనే కబ్జాలు
- కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



మట్టితో నింపుతున్న ఎఫ్‌టీఎల్ స్థలం



చెరువు ఎఫ్‌టీఎల్‌లో వెలసిన నిర్మాణాలు

**షాపూర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చెరువులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. స్థానిక పెద్దల సహాయంతో కబ్జాదారులు చెరువులను యథేచ్ఛగా కబ్జాచేస్తూ ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడంతో చెరువులు కనుమరుగవుతున్నాయి. కొందరు కబ్జాదారులు దర్జాగా చెరువులు కబ్జాచేసి అపార్ట్‌మెంట్లు, విల్లాలు నిర్మిస్తున్నారు. చెరువు శిఖం భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నా నిర్మాణాలు చేపడుతున్నారు. సర్కారు యంత్రాంగం నిర్లక్ష్యంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 94, 97, 98, 101లో 16ఎకరాల విస్తీర్ణంలో కట్టమైసమ్మ లింగం చెరువు విస్తరించి ఉంది. బాలానగర్ నుంచి నర్సాపూర్ వెళ్ళే ప్రధాన రహదారిలో ఉన్న జాతీయ రహదారిని ఆనుకొని చెరువు విస్తరించి ఉంది. ఈచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో రియల్ వ్యాపారులు, నిర్మాణ సంస్థల వారు అపార్టుమెంట్, విల్లాలు నిర్మిస్తున్నారు. ఇప్పటికే చెరువు ఎఫ్‌టీఎల్ చాలావరకు కనుమరుగు అయింది. చెరువు తూము, నాలాను సైతం కబ్జాకు గురయింది.

### సైట్‌లో చెరువు మ్యాప్ మాయం

కట్టమైసమ్మ చెరువు మ్యాప్‌ను హెచ్‌ఎండీఏ వెబ్‌సైట్‌లో మాయం చేశారు. గ్రేటర్‌లోని చెరువులకు సంబంధించిన మ్యాప్‌లో మాయం వెనుక భూకబ్జా దారులు, అవినీతి అధికారుల పాత్ర ఉన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. లింగం చెరువు సంబంధించిన ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లు సైతం ఆక్రమించుకొని కాంపౌండ్‌వాల్, భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం చెరువు స్థలాన్ని 9 మీటర్ల వరకు ఆక్రమించినట్లు తెలుస్తోంది. వెంటనే లింగం చెరువు ఎఫ్‌టీఎల్ మ్యాప్ హెచ్‌ఎండీఏ వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేసి భూ ఆక్రమణదారుల నుంచి చెరువు స్థలాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ స్థలాల్లో చేపడుతున్న, నిర్మాణాలు పూర్తయిన వాటిని పరిరక్షించాలని, నిర్మాణ సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### పట్టించుకోని అధికారులు

ఈ కబ్జాలపై అధికారులను వివరణ అడిగితే నిర్లక్ష్యపు సమాధానం, దాటవేసే విధంగా చెబుతున్నారు. అధికారుల అండదండలతోనే ఇవన్నీ జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కబ్జాదారుల నుంచి పుడుపులు పుచ్చుకొని చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. తీసుకొంటున్న జీతాలకు మూడు రెట్లు ముడుపుతో రాబడి వస్తోందని, దీంతోనే దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారని బహిరంగాంగానే వినబడుతున్నాయి.

### చెరువును కాపాడుతాం

ఇరిగేషన్ అధికారుల సమన్వయంతో సర్వే నిర్వహించి, సూరారం కట్టమైసమ్మ లింగం చెరువులో కబ్జా అవుతున్న ప్రాంతాన్ని కాపాడుతాం.

- మల్లికార్జున, డిప్యూటీ తహసీలాదార్

# 45 ఎకరాల చెరువు 10 కూడా లేదు..

- పరికి చెరువును కబ్జాదారుల నుంచి కాపాడండి

**జీడిమెట్ల, జనవరి 10(ఆంధ్రజ్యోతి):** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం, జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఉన్న పరికి చెరువును కబ్జాదారుల బారీ నుంచి కాపాడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. 45 ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సిన పరికి చెరువును బాలకృష్ణ అనే వ్యక్తి మట్టితో పూడ్చి కబ్జాచేస్తూ, నిర్మాణాలు సాగిస్తున్నాడని, అలాగే మన్‌బూమ్ కనస్ట్రక్షన్ వారు కూడా ఓపక్క కబ్జాచేసి నిర్మాణాలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం 10 ఎకరాలు కూడా కనపడని చెరువును కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 45 ఎకరాల చెరువును సరిహద్దులను గుర్తించి చెరువులో నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయాలని ఉమామహేష్ కోరారు. చెరువును ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఆక్రమణలకు గురి కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని కోరారు. కబ్జాదారులు బాలకృష్ణ, మన్‌బూమ్‌పై కేసులు నమోదు చేసి భవిష్యత్ తరాలకు చెరువును అందించాలని వారు పేర్కొన్నారు. పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారని వారు తెలిపారు.



హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేసి వస్తున్న సీపీఐ నాయకులు



గజ్వేల్‌లోని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకుడు శంభీపూర్ కృష్ణ

- దుండిగల్, జనవరి 10(ఆంధ్రజ్యోతి)




అతిథులకు ఫొటోను అందజేస్తున్న నిర్వాహకులు

## ఇంజనీరింగ్ విద్యపై ముగిసిన సదస్సు

**దుండిగల్, జనవరి 10(ఆంధ్రజ్యోతి):** ప్రగతినగర్‌లో వీఎన్‌ఆర్ వీజేఐఈటీ ఇంజనీరింగ్ విద్య, కుత్రిమ మేధా సంపత్తుపై ముడూ రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ సద్సను శుక్రవారం ముగిసింది. ఈ సదస్సులో పలు దేశాలకు చెందిన 350 మంది వక్తలు అతిథులు, నిపుణులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్య, పారిశామిక, ఉత్పదక, పరిశోధనగా రంగంలో ఉన్న మార్పులు, భవిష్యతలో రానున్నాయన్నారు. ఇండో యూనివర్సియల్, కొలాబరేషన్ ఫర్ ఇంజనీరింగ్ ఎడ్యూకేషన్ ఐయూసీఈఈ సంస్థ సహకారంతో పలు రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు 4 వందల పరిశోధనా పత్రాలు, 69 ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో వీఎన్‌ఆర్ వీజే ఐఈటీ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రమ్యణ్య కృష్ణ, డాక్టర్ ఆచార్య కృష్ణ వేదుల, డీన్ ఆచార్య పద్మశాయి, చెన్నకేశవరాజు, ఆచార్య సీడీ నాయడు. రవినాథ్, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జైలులో పరిచయం.. స్నేహంగా మారి

- గంజాయి దందా చేస్తున్న ముఠా అరెస్ట్
- 4.5 కిలోల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్ సిటీ, జనవరి 10(ఆంధ్రజ్యోతి):** గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డ నేరస్థులు జైలులో పరిచయం అయ్యారు. జైలు నుంచి బయటికి వచ్చి ముఠాగా ఏర్పడి పకడ్బందీగా గంజాయి రవాణా, విక్రయాలు చేస్తున్న నలుగురు నిందితులను, నలుగురు గంజాయి కొనుగోలుదారులను ఎల్బీనగర్ ఎస్‌ఓటీ, హయత్‌నగర్ పోలీసులు కలిసి అరెస్ట్ చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన నాయని శ్యాం(22) హయత్‌నగర్ అమన్‌గల్ బస్తీలో ఉంటూ పాల వ్యాపారం చేస్తున్నాడు. కొంతకాలంగా గంజాయి తాగడానికి అలవాటుపడ్డ ఇతడు ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు, ధూల్‌పేటలో గంజాయి కొని అధిక ధరలకు విక్రయించేవాడు.

ఇలా ఈజీ మనీకి అలవాటుపడి గంజాయి విక్రయిస్తున్న శ్యాంను అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. గంజాయి విక్రయాలు చేస్తున్న మహబూబ్‌బాద్‌కు చెందిన కందుకూరి చందు అలియాస్ ప్రేమ్‌చంద్(18)ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరూ జైలులో పరిచయం అయ్యారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత డిగ్రీ చదువుతున్న బుర్రా రాజేష్‌కుమార్ అలియాస్ రాము(20), బాలాపూర్‌కు చెందిన చిత్రం ఉదయ్‌కిరణ్(20)తో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా గంజాయి సేవించడానికి అలవాటుపడడంతో ధూల్‌పేట నుంచి గంజాయి కొనుగోలు చేసి, తాగడంతోపాటు హయత్‌నగర్ ప్రాంతంలో కస్టమర్లకు అధిక ధరలకు విక్రయించేవారు. వీరికి ఒడిషా మల్కాన్‌గిరి ప్రాంతానికి చెందిన గంజాయి విక్రేత అర్జున్‌తో పరిచయం అయింది. దాంతో వీరు ఒడిషా వెళ్లి తక్కువ ధరకే గంజాయి కొనుగోలు చేయడం ప్రారంభించారు. ఒడిషాలో కిలో గంజాయి రూ.మూడువేలకు కొనుగోలు చేసి, వాటిని 100 గ్రాముల ప్యాకెట్‌లుగా మార్చి ఒక్కో ప్యాకెట్ రెండువేల రూపాయలకు విక్రయిస్తున్నారు. వీరి వద్ద నుంచి దనరామొని రాఘవేందర్, జోగు వరుణ్‌కుమార్, గుడిమల్ల మహేష్, మర్రి అఖిల్‌రాజ్‌లు కొనుగోలు చేస్తున్నారు. డిసెంబర్ 30వ తేదీన ఒడిషా వెళ్లిన శ్యాం 7కిలోల గంజాయి కొనుగోలు చేశాడు. వాటిని చిన్న ప్యాకెట్లలో మార్చి విక్రయించడం ప్రారంభించాడు. ఇతడి దందాపై పక్కా సమాచారమందుకున్న ఎస్‌ఓటీ, హయత్‌నగర్ పోలీసులు హయత్‌నగర్ జీ స్కూల్ వెనుకవైపు గంజాయి విక్రయిస్తుండగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 4.50కిలోల గంజాయి, మూడు బైకులు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

### మరో కేసులో 1.50 కిలోల గంజాయి

మీర్‌పేట్ ఆదిత్యనగర్‌కు చెందిన బర్సు నాగేందర్ శ్రీనివాస్ (28) బతుకుదెరువు కోసం ర్యాపిడో రైడర్‌గా పనిచేస్తున్నాడు. అధిక సంపాదన కోసం ఇతడు గంజాయి విక్రయాలు చేస్తున్నాడు. ఇతడి దందాపై పక్కా సమచారమందుకున్న ఎల్బీనగర్ ఎస్‌ఓటీ, హయత్‌నగర్ పోలీసులు శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి 1.50 కిలోల గంజాయి, ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.



హెచ్ఏఎల్ కాలనీలో నిరంతరాయంగా వెలుగుతున్న వీధిలైట్లు

## పగలూ రాత్రీ వెలుగులే

**షాపూర్‌నగర్, జనవరి 10(ఆంధ్రజ్యోతి):** గాజులరామారం డివిజన్‌లోని హెచ్‌ఏఎల్‌కాలనీ కమాన్ సమీపంలో ఒక వీధిలైటు వారం రోజులుగా పగలు, రాత్రి అనే తేడాలేకుండా నిరంతరాయంగా వెలుగుతోంది. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ప్రభుత్వం చెపుతున్నా అధికారులు, లైన్‌మెన్‌ల నిర్వాకం వలన విద్యుత్ నిరుపయోగంగా మారుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఎన్‌సీఎల్ కాలనీలో స్వామివారిని దర్శించుకొంటున్న భక్తులు



హెచ్‌ఎంటీ కాలనీలో స్వామివారిని దర్శించుకొనేందుకు బారులు తీరిన భక్తులు



వేంకటేశ్వరస్వామి పూజల్లో పాల్గొన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు కేఎం. ప్రతాప్ కుటుంబసభ్యులు

# గోవిందా.. గోవిందా

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**జోన్‌బృందం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి):** వైకుంఠ ఏకాదశి మహాపర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఉదయం నాలుగు గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్‌లో వేచిఉన్నారు. నియోజకవర్గంలోని నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపల్‌లోని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలో, ఎన్‌సీఎల్, గోదావరి హోమ్స్, పద్మానగర్-ఫేజ్ 2, గణేష్‌నగర్, ఆదర్శనగర్, హెచ్‌ఎంటీ కాలనీ, జగద్గిరిగుట్ట, టీఎస్ఐఐసీ కాలనీ, ఉషోదయకాలనీ, గాజులరామారం తదితర వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో స్వామివారికి ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో స్వామివారిని దర్శించుకొనేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.



సీతారామాంజనేయ దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి



గోదావరి హోమ్స్‌లోని స్వామివారిని దర్శించుకొన్న బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి భరత్‌సింహారెడ్డి, కమిటీ సభ్యులు



గాజులరామారం స్వామి ఆలయానికి వచ్చిన భక్తులకు పానియాలు అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం



వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద స్వామి దర్శనం కోసం క్యూ



జగద్గిరిగుట్ట వెంకటేశ్వరస్వామి టెంపుల్‌లో క్యూలో నిలబడిన భక్తులు